# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 17-05-2016**

ఆపరేషన్ మేఘదూత్ లో పాల్గొని ప్రాణాలు వదిలిన సైనికుడు వైశాఖ సంతోష్ కుమార్ కుటుంబానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ఫైలుపై మంగళవారం సిఎం సంతకం చేశారు. గత ఏడాది డిసెంబర్ 21న సియాచిన్ లో ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన సంతోష్ కుమార్ మృతి చెందారు. ఆయన భార్య నాగమణికి రూ. 25 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం తరపున అందించాలని సిఎం ఆదేశించారు. నాగమణికిగానీ, ఆమె సూచించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి గానీ ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పించాలని చెప్పారు.

**సిపిఆర్ఓ టు సిఎం**